క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బోనకల్: మండలంలోని రాయన్నపేటలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లావ్యాప్తంగా ప్రారంభించిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాల వలన రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాణి, మధిర మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రవి, సహకారసంఘం అధ్యక్షుడు రామకోటేశ్వరరావు, సీఈఓ మల్లిఖార్జునరావు, ఏఈఓ నాగసాయి, రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మధిర: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ మధిర యూనిట్ నూతన క్యాలెండర్లను జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ గురువారం ఆవిష్కరించారు. మధిర యూనిట్ అధ్యక్షుడు సుదర్శన్, సభ్యులు కొండయ్య, లక్ష్మణరావు, రఫీ, అహ్మద్, గోపాలరావు, ఉషారాణి, కౌన్సిలర్ మల్లాది వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

ఏన్కూరు: మండలంలోని గార్లఒడ్డులోని సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా లాలు కుటుంబాలను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ గురువారం పరామర్శించారు. ఇటీవలే శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ప్రమాదానికి గురై స్వల్ప గాయాలయ్యాయి. భూక్య లాలు కుమారుడు ప్రమాదంలో గాయలపాలయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బానోత్ సురేష్ నాయక్, మేడ ధర్మారావు, ఇవూరి సైదులు, భూక్యా చందులాల్, నాగేశ్వరరావు, వీనోద్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీచైతన్య టెక్నో విద్యార్థులకు అవార్డులు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని గుడిపాడు రోడ్డులో ఉన్న చైతన్య టెక్నో స్కూల్‌లో ఐఎస్‌టీఎస్ఓ ఆధ్వర్యాన నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు గురువారం బహుమతులు, పతకాలు అందజేశారు. టౌన్ సీఐ టి.కరుణాకర్, ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని పతకాలు అందజేసి మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను మేధస్సు పెంచుకునేలా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వై.మురళీకృష్ణతో పాటు రాయల సుజాత, రాయల రాకేష్, ఎదుళ్ల అపర్ణ, మిర్యాల రవికుమార్, గజవెల్లి ఏసుబాబు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల అధ్యక్షుడిగా ప్రశాంత్

తల్లాడ: తల్లాడ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ అధ్యక్షుడిగా అన్నారుగూడెంకు చెందిన గొడ్ల ప్రశాంత్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యాడు. గురువారం తల్లాడలో అసోషియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా శీలం కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిగా సూరిబాబులను ఎన్నుకున్నారు.



ప్రశాంత్ చెర్రీ

ఘనంగా 'సాయిస్ఫూర్తి' వార్షికోత్సవం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి డీఏవీ స్కూల్ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. డీఏవీ తెలంగాణ రీజినల్ అధికారి వీఎస్ఎల్.శేషాద్రి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద మాట్లాడగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హార్వెస్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి, డీఏవీ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ సీహెచ్.విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శేషారత్నకుమారి, సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు పలువురి పరామర్శ

వైరారూరల్: వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బీడీకే.రత్నం తల్లి మాణిక్యమ్మ(104) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమేరకు ఎమ్మెల్యే రాములు నాయక్ ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించి చైర్మన్, కుటుంబీకులను పరామర్శించారు. ఏసీపీ రెహమాన్, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ కనకదుర్గతోపాటు షేక్ లాల్ మహ్మద్, బాణాల వెంకటేశ్వర్లు, పసుపులేటి మోహన్‌రావు, మచ్చా వెంకటేశ్వర్లు, కాపా మురళీకృష్ణ, దాసరి దానియేలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం, భీమవరం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో గురువారం బాబాకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రుపాలెంలోని సాయిబాబా ఆలయంలో కోనేరు వెంకట కృష్ణారావు-పద్మావతి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కంచర్ల వెంకటస్వామి ఉన్నారు.

లక్ష్యానికి మించి ఆదాయం

- రూ.3.19 కోట్లకు గాను రూ.4.11 కోట్ల వసూలు
- పత్తి మీదనే అధిక ఆదాయం
- హర్షం వ్యక్తం చేస్తున్న అధికారులు



ఏన్కూరు మార్కెట్ కమిటీ కార్యాలయం

ఏన్కూరు : లక్ష్యానికి మించి ఏన్కూరు మార్కెట్ కమిటీ ఆదాయం సాధిస్తుంది. ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ద్వారా మార్కెట్ కమిటీకి ఈ ఆదాయం వస్తుంది. ప్రతీ సంవత్సరానికి లక్ష్యానికి మించి మార్కెట్ ఆదాయం సాధిస్తుండడంతో అధికారులు మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఏన్కూరు మార్కెట్ కమిటీ ఈ ఏడాది ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు రూ.3.19 కోట్ల ఆదాయం సాధించాలని అధికారులు లక్ష్యం ఉండగా.. దీనికి మించి రూ.4.11 కోట్ల ఆదాయం సాధించింది. ఎక్కువగా పత్తి మీద ఆదాయం వచ్చింది. ఉమ్మడి జిల్లాలో ఏన్కూరు, జూలూరుపాడు మండలాల్లో ఎక్కువగా పత్తి సాగు చేస్తారు. ఈ ఏడాది పత్తికి గిట్టుబాటు ధర రావడంతో మార్కెట్‌కు కూడా ఆదాయం వచ్చింది. మొత్తం రూ. 4.11 కోట్ల ఆదాయంలో పత్తి మీదనే రూ.3 కోట్ల వరకు 90 శాతం ఆదాయం వచ్చింది.

పత్తిపై ఆదాయం ఎక్కువ..



ఏన్కూరు మార్కెట్ కమిటీ ఆదాయం లక్ష్యానికి మించి సాధించాం. ఈ ఏడాది అధికారుల లక్ష్యం రూ. 3.19 కోట్లు కాగా.. రూ. 4.11 కోట్లు మేర ఆదాయం సాధించాం. గ్రామాల్లో చిల్లర కొంటర్లు లేకుండా చూసాం. చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచాం. సిబ్బంది కృషి కూడాఉంది. పత్తిపై ఎక్కువ ఆదాయం వచ్చింది. – ఎన్.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి, ఏన్కూరు

ఆదాయం వివరాలిలా..

ఏన్కూరు మార్కెట్ పరిధిలో పంటపై వచ్చిన ఆదాయం వివరాలు ఇలా ఉన్నాయి. పత్తి పంటపై రూ.3.12 కోట్లు ఆదాయం రాగా.. మిర్చిపై రూ.66 లక్షలు, ధాన్యంపై రూ.31లక్షలు, మొక్కజొన్న పై రూ.42 వేలు, సుబాబుల్ ద్వారా రూ. 1.28 లక్షలు, మినుములు ద్వారా రూ.15 వేలు ఆదాయం వచ్చింది. మార్కెట్ కమిటీ ద్వారా జూలూరుపాడు మండలంలో పత్తిపై ఎక్కువగా ఆదాయం వచ్చింది. ఈ ఆదాయంతో మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

తల్లాడ/కల్లూరురూరల్: తల్లాడ మండలంలోని రామానుజవరం, కల్లూరులోని కృష్ణయ్య బంజర, లింగాల గ్రామాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని తల్లాడ, కల్లూరు ఎంపీపీలు దొడ్డా శ్రీనివాసరావు, బీరవల్లి రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు శీలం కోటారెడ్డి, ప్రమీల దేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశాల్లో ఎంపీపీలు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో రైతుబంధు మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, వైద్యాధికారి రత్న మనోహర్, కార్యదర్శి కటికి శ్రీనివాసరావు, కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు అజయ్‌కుమార్, లింగాల సర్పంచ్ అరుణ, సొసైటీ డైరెక్టర్ భాస్కర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నాగప్రసాద్, ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి ఎండీ.ఆసీఫ్, హెచ్ఎస్ రామారావు, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తల్లాడ: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

నిరవధిక సమ్మె చేపట్టిన గ్రామదీపికలు



ఏపీఎం నాగపుల్లారావుకు వినతిపత్రం అందిస్తున్న వీఓఏలు

ముదిగొండ/కల్లూరు/పెనుబల్లి: ముదిగొండలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట, కల్లూరు, పెనుబల్లిలోని ఐకేపీ కార్యాలయాల వద్ద గురువారం గ్రామ దీపికలు నిరవధిక సమ్మె చేపట్టారు. మండలంలోని గ్రామ దీపికలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం కల్లూరు ఏపీఎం ఎం.వెంకట్రామారావు, పెనుబల్లి ఐకేపీ ఏపీఎం నాగపుల్లారావుకు వినతిపత్రం అందించారు. సమస్యలు పరిష్కరించేవరకు తాము విధులకు దూరంగా ఉంటూ.. సమ్మె కొనసాగిస్తామని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఓఏలు బి.కృష్ణకుమారి, శ్రీదేవి, కృష్ణవేణి, దేవమణి, రజిత, నాగమణి, రమాదేవి, ఉబ్బన సునీత, పుల్లమ్మ, విజయలక్ష్మి, జ్యోతి, శివనాగలక్ష్మి, మణి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

24న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కల్లూరు: ఈ నెల 24న జరుపతల పెట్టిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక డీఎస్‌పీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు హాజరు కానున్నారని తెలిపారు. ఈకార్యక్రమానికి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలన్నారు. అదే విధంగా రూ. 11 కోట్లతో నిర్మించనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి, ఇరిగేషన్ సీఈ కార్యాలయానికి మంత్రి హరీష్‌రావు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, జిల్లా కమిటీ సభ్యులు చందర్‌రావు, పాలెపు రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జేవీఆర్ కళాశాలలో విస్మృతోపన్యాసం..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం అధ్యాపకురాలు ఎం.మాధవి ఆధ్వర్యంలో గురువారం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వీరన్న అధ్యక్షతన విస్మృతోపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.విజయనందరాజు మాట్లాడారు. ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్‌కుమార్, రాంబాబు, బంగారి, చెన్నారావు, రవికుమార్, ఆంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంఈఓ బి.రాములు అన్నారు. మండలంలోని సిద్దారం ప్రాథమికోన్నత పాఠశాలకు హైద్రాబాద్‌కు చెందిన నాష్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ బి.సత్యనారాయణరెడ్డి 50 డ్యుయల్ డెస్కులు, 18 కుర్చీలు, 10 బీరువాలు, 10 గ్రీన్ బోర్డులు, 8 కంప్యూటర్ టేబుల్స్, రెండు ఐరన్ రాక్స్, ఒక ఆఫీస్ టేబుల్‌లు విరాళంగా అందించారు. వీటిని గురువారం మండల విద్యాశాఖాధికారి బి.రాములు పాఠశాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నక్కా రాజేశ్వరరావు, సర్పంచ్ ఉదయలక్ష్మి, జి.వెంకటేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఎస్.మధుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం


కారేపల్లి: చీమలపాడు ఘటనలో మృతిచెందిన బాధిత కుటుంబాలతో పాటు, కాళ్లుకోల్పోయిన క్షతగాత్రులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. గురువారం గేటురేలకాయలపల్లిలో చీమలపాడు ఘటనలో మృతి చెందిన ధరంసోత్ లక్ష్మా సంస్మరణ కార్యక్రమానికి హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు శంకర్, పాండ్యానాయక్, సర్పంచ్‌లు సక్రాం, కిషోర్, కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆర్థిక సాయం..

కారేపల్లి: చీమలపాడు ఘటనలో.. మృతిచెందిన స్టేషన్ చీమలపాడు గ్రామానికి చెదిన రమేష్ కుటుంబానికి నానునగర్‌తండా సర్పంచ్ మాలోత్ రాంజీనాయక్ భార్య చిట్టి చేతుల మీదుగా రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందించారు. మల్సూర్, బన్సిలాల్, లాలు, గణేష్, మోహన్, పాల్గొన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు వేదికముందు కూర్చొని నిరసన తెలిపారు. సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే ఏఓ అబ్బూరి శరత్‌బాబు నివేదికను చదువుతుండగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మూకుమ్మడిగా సమావేశ వేదిక వద్దకు వచ్చి సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ప్రకటించిన రూ.10 లక్షలు ఎప్పైనాయని ప్రశ్నించారు. 10 నెలలుగా పంచాయతీలకు మేము చేసిన పనులకు నిధులు మంజూరు చేయకుంటే అభివృద్ధి పనులు ఏలా చేయాలని ప్రశ్నించారు. అధికారులు సమాదానం తెలపకపోవడంతో నిరసన తెలిపి సమావేశాన్ని బహిష్కరిస్తూ అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో ఈ సమావేశం అధికారుల ప్రగతి నివేదిక చదవడానికే పరిమితమైంది. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుమాదవ్, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

గ్రామ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలతో నిరసన

కారేపల్లి: తమ ఉద్యోగాలను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరుతూ.. కారేపల్లి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జిలు ధరించి గురువారం నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు భూక్యా నిరంజన్, తేజావత్ సీమశ్రీ, గుగులోత్ ప్రేమ్‌కుమార్, రఘు, రాకేష్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వైరా: ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగేళ్ల ప్రొహిబిషన్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు గురువారం ఎమ్మెల్యే రాములునాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. నాలుగేళ్ల పూర్తి చేసుకున్న తమకు ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు గరికపాటి కుమార్, గుగులోత్ రవి, మేడేపల్లి ప్రసాద్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

మడుపల్లి విద్యార్థులకు ఎల్ఐసీ అవార్డులు

మధిర: మండలంలోని మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్ఐసీ మధిర బ్రాంచ్ వారు స్టూడెంట్స్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ మధిర బ్రాంచ్ మేనేజర్ ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఏజెంట్ అప్పారావు, పాఠశాల ఉపాధ్యాయులు తోట నర్సింహారావు, బూసా కోటేశ్వరరావు, కిషోర్, రామిరెడ్డి, బాబురావు, జ్యోతిర్మయి, కృష్ణయ్య, చైతన్య, చిట్టిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైపై ఆరోపణలు అవాస్తవం

ఏన్కూరు: ఏన్కూరు ఎస్సై సాయికుమార్‌పై కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని జన్నారం సర్పంచ్ ధరావత్ పద్మ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆమె మాట్లాడుతూ పొన్నం హరికృష్ణ ఇరవై మందితో వచ్చి తన కుమారుడి ఫోన్ పగలగొట్టడమే కాక తనను నెట్టేయడంతో వీడియో ఆధారంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి కేసు నమోదు చేయగా, ఎస్సై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం పిన్ని వెంకటనారాయణ మాట్లాడుతూ తమ కుమారుడు కిషోర్‌పై అరెస్టు వారెంట్ జారీ అయినా.. ఆయన గ్రామంలో ఉండని విషయాన్ని ఎస్సై పిలిస్తే చెప్పానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జన్నారం, ఏన్కూరు, టీఎల్ పేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వైరారూరల్: మండలంలోని నారపునేనిపల్లి, పూసలపాడు గ్రామాల్లో పూసలపాడు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు, నారపునేనిపల్లి ఎంపీటీసీ శీలం వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. రైతులు తమ ధాన్యం రాశులను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

హద్దులు నిర్ణయించాలి

కారేపల్లి: కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని సర్వే నంబర్ 38లోని ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించాలని ఆటో యూనియన్ నాయకులు, గ్రామ యువకులు గురువారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్, ఖలీలుల్లా ఖాన్, గౌసుద్దీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

సత్తుపల్లి/వైరా/కల్లూరు: రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. గురువారం సత్తుపల్లిలోని స్థానిక మాధురి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వైరా మున్సిపాలిటీలో ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, కల్లూరులోని వెన్నవల్లిగ్రామంలోని స్థానిక మదీన మసీదులో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్, షేక్ రసూల్, ఎండీ మీరా సాహెబ్, షేక్ గౌస్, గౌసుద్దీన్, అబ్దుల్ రహమాన్, వెంకటేశ్వర్లు, షేక్ లాల్‌మహ్మద్, కౌన్సిలర్ కోటయ్య, కాపా మురళీ కృష్ణ, షేక్ బీబా, మదీన మసీదు సదర్ ఎస్‌కే రషీదు, సర్పంచ్ శ్రీమన్నారాయణ, మార్తి వీరయ్య, మోహన్‌రావు, జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మసీద్ సదర్ ముఖరం హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు రఫీ, వనమా వాసు, ఎస్‌కే మౌలాలీ, కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఛాంద్‌పాషా, గఫార్, మీరా తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లి: ముస్లింలకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



వైరా: ఇఫ్తార్ విందు తినిపిస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

కొణిజర్ల: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు రాంజాన్ తోఫాను పంపిణీ చేస్తుంది. దీనిని ఎంపీపీ గోసు మధు, తహసీల్దార్ దొడ్డారపు సైదులు గురువారం ముస్లింలకు అందజేశారు. మండల వ్యాప్తంగా 300 మంది నిరుపేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, పెద్ద మునగాల సర్పంచ్ శ్రీనివాసరావు, తనికెళ్ల ఎంపీటీసీ సభ్యుడు గుండ్ల కోటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'పోడు'కు పట్టాలు ఇవ్వాలి



ఏన్కూరు: మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం

ఏన్కూరు: పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూములకు పట్టాలిస్తామని ప్రకటన చేసిన కేసీఆర్ ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. పోడు రైతులకు గిరివికాస్ పథకం కింద బోర్లు, మోటర్లు వేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లాలో 19 లక్షల మంది గిరిజనులు ఉన్నారని, ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగేశ్వరరావు, రేగళ్ల తిరుమలరావు పాల్గొన్నారు.

పెనుబల్లి: గిరిజనులకు పోడు భూమి పట్టాలు ఇవ్వాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలంలోని రామచంద్రాపురంలో గురువారం ఆయన పర్యటించి, ఆ గ్రామంలో ఉన్న పోడు రైతులతో పాటు గిరిజన రైతులందరికీ పోడు భూమి పట్టాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజబాబు, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, కాంతయ్య, రమేష్, దస్తగిరి పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

మధిర/సత్తుపల్లిటౌన్: అగ్నిప్రమాదాల నివారణలో ప్రజలందరు భాగస్వామ్యులు కావాలని మధిర, సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్లు వెంకటేశ్వరరావు, ఐ.చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం మధిరలోని మడుపల్లి మడుపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక యంత్రంతో మంటలను అదుపుచేసే కార్యక్రమాలను ప్రదర్శించారు. సత్తుపల్లిలోని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలోని విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమాలల్లో అగ్నిమాపక సిబ్బంది అనంతరావి ఎరెడ్డి, నాగేశ్వరరావు, చెన్నారావు, మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు తోట నర్సింహారావు, బూసా కోటేశ్వరరావు, బాబురావు, కిషోర్, జ్యోతిర్మయి, రామిరెడ్డి, కృష్ణయ్య, చైతన్య, చిట్టిబాబు, పి.నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఫైజుద్దీన్, వీరభద్రం, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మధిర: అగ్నిమాపక సిబ్బందిని సన్మానిస్తున్న మడుపల్లి పాఠశాల ఉపాధ్యాయులు

పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

సత్తుపల్లిరూరల్: పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమౌతుందని ఎంపీపీ దొడ్డా హైమావతి అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు రైతువేదికలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా పంచాయతీ నిర్వహణపై ఏపీడీ వెంకటరాజు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడుతూ.. గ్రామాల్లో చెత్త సేకరణ, తడి, పొడి చెత్తగా వేరు చేయుట, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, డంపింగ్ యార్డ్ నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ సుభాషిణి, ఈజీఎస్ ఏపీఓ బాబురావు, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ అనూప్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను అన్ని మండలాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లు, టీడీపీ కార్యాలయాల్లో ఆ పార్టీ ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని.. సొంత స్థలం ఉన్నవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం అన్ని మండలాల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్లకు వినతులు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని హామీలు ఇచ్చేందే తప్ప అమలు చేయలేదన్నారు. తెలంగాణలో పేదలు బతకటం కష్టంగా మారిందన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పేదలకు అందని ద్రాక్షాగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరు: తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రజాపంథా నాయకులు



సత్తుపల్లిటౌన్: ప్రదర్శన నిర్వహిస్తున్న జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు